Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 15 ] AMARAVATI, THURSDAY, 15th SEPTEMBER, 2022.

# ANDHRA PRADESH BILLS

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 15th September, 2022.

## L. A. Bill No. 15 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS ACT, 1966.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy -Third Year of the Republic of India as follows,-

**1.** (1) This Act may be called the Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets (Amendment) Act, 2022. Short title and commencement.

(2) It shall be deemed to come into force on and from the 24th May 2022.

**2.** In the Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets Act, 1966, in section 16,- Amendment of section 16. Act No.16 of 1966.

**(i)** after sub-section (1), the following new sub-section shall be inserted, namely,-

"(1-a). Notwithstanding anything contained in sub-section (1), it shall be competent for the Government to issue directions to all or specified Agricultural Market Committees (AMCs) to make such other additional contributions to the Central Market Fund (CMF) for such period as may be indicated to fulfil the objectives of the Act as

enumerated in clause (iii-b) of sub-section (2) of section 16".

(ii) in sub-section (2),-

(a) for the words "**Government treasury at Hyderabad", the words "Government treasury and / or any Scheduled Bank in the State**" shall be substituted.

(b) after clause (iii-a), the following new clause shall be inserted namely,-

"(iii-b) Deployment of funds for the purpose of development of agriculture and agricultural marketing activities including improving connectivity from farmgate to markets, primary processing facilities, Rythu Bazars, farmgate infrastructure and facilities in the market yards, in participation with State owned undertakings, if deemed necessary.

Repeal and Savings.

Ordinance No.5 of 2022.

**3.** (1) The Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets (Amendment) ordinance, 2022 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Agricultural Marketing Department has proposed for deployment of funds for the purpose of developmental works in the market yards, primary processing facilities, laying & improving rural roads connecting farmgate to market yard, construction and developing Rythu Bazars etc.. The market yards play a key role in faciiitating farmers in marketing their Agriculture and Horticulture produce.

To serve the farming society in a better way by making AMCs more accessible to farmers and to bring better coordination, reorganization of AMCs was taken up. This resulted in creation of 27 new Agricultural Market Committees making a total of 218 AMCs functioning in the State. The current income of AMCs is insufficient and additional funds are required for taking up long term infrastructure works. To generate additional revenue for AMCs, it was proposed to increase income of the Market committees by revising the market fee on certain commodities.

In this connection, the Government have issued orders vide G.O.Ms.No.27, Agri. & Coop. (AM.II) Dept., dated:22.04.2022 revising the market fee on the trade value of Paddy from the existing 1% to 2% and in respect of prawns / shrimp, the market fee has been revised from 0.25% to 1% on the trade value for prawns / shrimp exported to other countries and from 0.50% to 1% on the trade value for prawns / shrimp sold in domestic market duly withdrawing the concession given earlier.

The market cess collected by the particular Agricultural Market Committees needs to be utilized for permitted activities within that Agricultural Market Committee limits other than 25% contribution to Central Market Fund (CMF) under section 16 of the AP (AP&LS) Markets Act, 1966. The Central Market Fund is available for developmental works in needy Agricultural Market Committees as grant-in-aid or as loan.

Since, there is limit in contribution to Central Market Fund, since many of the Agricultural Market Committees do not have sufficient funds for developmental works, it is proposed to provide an amendment to the section 16 of the AP (AP&LS) Markets Act, 1966 as below:-

1) to enable additional contribution to Central Market Fund from specified Agricultural Market Committees for specified amounts for a specified period.

2) to deploy the Central Market Fund (CMF) for development of

agriculture and agricultural marketing activities including improving connectivity from farmgate to markets, primary processing facilities, Rythu Bazars, farmgate infrastructure and facilities in the market yards, in participation with State owned undertakings if deemed necessary.

The agricultural season is commencing soon and there is need to take up works before the spread of monsoon. Therefore, it has been felt necessary to amend Section 16 of the AP(AP&LS) Markets Act, 1966.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets Act, 1966 (Act 16 of 1966) suitably.

As the Legislature of the State of Andhra Pradesh is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets (Amendment) ordinance, 2022 (A.P. Ordinance No.5 of 2022) was promulgated by the Governor on 21st May, 2022, which was published in Andhra Pradesh Gazette dated 24th May,2022.

The bill seeks to replace the said ordinance and to give effect to the above decision.

**KAKANI GOVARDHAN REDDY,**
Hon'ble Minister for Agriculture, Cooperation,
Marketing & Food Processing.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh (Agricultural Produce And Livestock) Markets (Amendment) Bill, 2022 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KAKANI GOVARDHAN REDDY,**
Hon'ble Minister for Agriculture, Cooperation,
Marketing & Food Processing.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబర్ నెల, 15వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022లోని 15వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 2022, మే 24వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966లోని 16వ పరిచ్ఛేదములో,- 16వ పరిచ్ఛేదమునకు సవరణ. 1966లోని 16వ చట్టము.

(i) ఉప-పరిచ్ఛేదము (1) తరువాత ఈ క్రింది కొత్త ఉప-పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"(1-ఎ) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ, 16వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (iii-బి)లో పేర్కొనినట్లు చట్టములోని ఉద్దేశాలను నెరవేర్చుటకుగాను, సూచించబడునట్టి కాలావధి మేరకు కేంద్ర మార్కెట్ నిధి (సిఎంఎఫ్)కి అట్టి ఇతర అదనపు అంశదాయములను చేయుటకై అన్ని లేదా నిర్దిష్ట వ్యవసాయ మార్కెటు కమిటీ (ఏఎమ్‌సిలు)లకు ఆదేశములను జారీచేయుటకు ప్రభుత్వము సమర్థత కలిగివుండును."

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(ఎ) "హైదరాబాదులోని ప్రభుత్వ ఖజానా" అను పదములకు బదులుగా "ప్రభుత్వ ఖజానా మరియు/లేదా రాష్ట్రములోని ఏదేని అనుసూచిత బ్యాంకు" అను పదములను ఉంచవలెను.

(బి) ఖండము (iii-ఎ) తరువాత ఈ క్రింది కొత్త ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(iii-బి) అవసరమని భావించినచో, రాష్ట్ర ప్రభుత్వ స్వామిత్వ అధీన సంస్థల భాగస్వామ్యముతో వ్యవసాయ క్షేత్రం నుండి మార్కెట్‌లకు అనుసంధానత, ప్రాథమిక ప్రాసెసింగు సదుపాయములు, రైతుబజార్లు, వ్యవసాయ క్షేత్ర మౌలిక సదుపాయముల కల్పన మరియు మార్కెట్ యార్డులలో సదుపాయములను మెరుగుపరచుటతో పాటు వ్యవసాయ మరియు వ్యవసాయ మార్కెటింగు కార్యకలాపముల అభివృద్ధి నిమిత్తం నిధులను వినియోగించుట.".

3. (1) ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2022ను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. రద్దు మరియు మినహాయింపులు. 2022లోని 5వ అధ్యాదేశము.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

మార్కెట్ యార్డులలో అభివృద్ధి పనులు, ప్రధాన ప్రాసెసింగు సదుపాయాలు, వ్యవసాయ క్షేత్రాన్ని మార్కెట్ యార్డుతో కలుపుతూ గ్రామీణ రోడ్లను వేయుట మరియు వాటిని మెరుగుపరచుట, రైతు బజార్లు మొదలగు వాటి నిర్మాణము మరియు వాటి అభివృద్ధి నిమిత్తం నిధులను వినియోగించాలని వ్యవసాయ మార్కెటింగు శాఖ ప్రతిపాదించింది. తమ వ్యవసాయ మరియు ఉద్యాన ఫలసాయ మార్కెటింగులో రైతులకు సౌలభ్యం కలిగించుటలో మార్కెట్ యార్డులు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి.

రైతులకు ఏఎంసిలను మరింత చేరువ చేయుట ద్వారా మెరుగైన రీతిలో వ్యవసాయ సమాజానికి సేవనందించుటకు మరియు మెరుగైన సమన్వయాన్ని తీసుకురావడానికిగాను, ఏఎంసిల పునర్వ్యవస్థీకరణను చేపట్టడం జరిగింది. దీని ఫలితంగా 27 కొత్త వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఏర్పాటు చేయబడి రాష్ట్రంలో మొత్తం 218 ఏఎంసిలు పనిచేస్తున్నాయి. ప్రస్తుతము ఏఎంసిల ఆదాయం సరిపడనంతగా ఉంది మరియు దీర్ఘకాలిక మౌలిక సదుపాయ పనులను చేపట్టుటకు అదనపు నిధులు అవసరమై ఉన్నాయి. ఏఎంసిలకు అదనపు రెవెన్యూను కల్పించడానికై, కొన్ని సరకులపై మార్కెట్ ఫీజును సవరించడం ద్వారా మార్కెట్ కమిటీల ఆదాయాన్ని పెంచడానికి ప్రతిపాదించడం జరిగినది.

ఈ సందర్భంగా ప్రభుత్వము వరి ధాన్యం వర్తక విలువపై ప్రస్తుతమున్న మార్కెట్ ఫీజును 1 శాతం నుండి 2 శాతానికి సవరిస్తూ 22-04-2022వ తేదీగల వ్యవసాయ మరియు సహకార (ఏఎం.II) శాఖ, జి.ఓ.ఎంఎస్. నెం.27 ద్వారా ఉత్తరువులను జారీచేసింది. రొయ్యలు/ష్రింప్ విషయంలో ఇతర దేశాలకు ఎగుమతిచేసిన రొయ్యలు/ష్రింప్ వర్తక విలువపై మార్కెట్ ఫీజును 0.25 శాతం నుండి 1 శాతానికి మరియు దేశీయ మార్కెట్‌లో అమ్మిన రొయ్యలు/ష్రింప్ వర్తక విలువపై 0.50 శాతం నుండి 1 శాతానికి సవరించడం జరిగింది. ఇంతకుముందు ఇచ్చిన రాయితీని సమగ్రంగా ఉపసంహరించడం జరిగినది.

నిర్దిష్టమైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు వసూలుచేసే మార్కెట్ రుసుమును ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్‌ల చట్టము, 1966లోని 16వ పరిచ్ఛేదము క్రింద సమకూర్చిన కేంద్ర మార్కెట్ నిధి (సిఎంఎఫ్)కి వాటా విరాళంగా ఇచ్చిన 25 శాతం కాకుండా సదరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధులలో అనుమతించిన కార్యకలాపాలకు వినియోగించవలసిన అవసరం ఉంది. సహాయక గ్రాంటు లేదా రుణంగా అవసరమున్న వ్యవసాయ మార్కెట్ కమిటీలలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర మార్కెట్ నిధి లభ్యంగా ఉన్నది.

కేంద్ర మార్కెట్ నిధికి వాటా విరాళంలో పరిమితి ఉన్నందున, అభివృద్ధి పనుల కోసం అనేక వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తగినన్ని నిధులు లేకపోవడం వలన, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966లోని 16వ పరిచ్ఛేదమునకు ఈ క్రింది విధంగా ఒక సవరణను చేయడానికి ప్రతిపాదించడం జరిగింది:-

1) ఒక నిర్దిష్ట కాలావధిపాటు నిర్దిష్ట మొత్తాల కొరకై నిర్దిష్ట వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండి కేంద్ర మార్కెట్ నిధికి అదనంగా వాటా విరాళాలకు వీలు కల్పించడానికి.

2) అవసరమని భావించినచో, రాష్ట్ర ప్రభుత్వ స్వామిత్వ అధీనసంస్థల భాగస్వామ్యంతో వ్యవసాయ క్షేత్రం నుండి మార్కెట్‌లకు అనుసంధానత, ప్రాథమిక ప్రాసెసింగ్ సదుపాయాలు, రైతుబజార్లు, వ్యవసాయ క్షేత్ర మౌలిక సదుపాయాల కల్పన మరియు మార్కెట్ యార్డులలో సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు వ్యవసాయ మరియు వ్యవసాయ మార్కెటింగ్ కార్యకలాపముల అభివృద్ధి నిమిత్తం కేంద్ర మార్కెట్ నిధి (సిఎంఎఫ్) నిధులను వినియోగించుకోవడానికి.

వ్యవసాయ సీజను మొదలు కానున్నందుననూ మరియు వర్షాలు కురవడానికి ముందుగా పనులను చేపట్టే అవసరమున్నది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966లోని 16వ పరిచ్ఛేదమునకు సవరణను చేయవలసిన అవసరమున్నది.

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల చట్టము, 1966 (1966లోని 16వ చట్టము)ను తగిన విధంగా సవరించవలెనని నిర్ణయించినది.

శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి అప్పుడు సమావేశంలో లేనందుననూ, పై నిర్ణయాన్ని వెంటనే అమలుచేయాలని నిర్ణయించినందున, మే 21, 2022వ తేదీన గవర్నరు ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 5వ అధ్యాదేశము)ను జారీచేశారు. ఇది మే 24, 2022వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురింపబడినది.

సదరు అధ్యాదేశము స్థానములో ప్రవేశపెట్టబడిన బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయాలని ఉద్దేశిస్తున్నది.

కాకాణి గోవర్ధన్ రెడ్డి,
వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కాకాణి గోవర్ధన్ రెడ్డి,
వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ మరియు
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి.

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.